ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ - మిడ్జిల్

నేడే జడ్చర్ల పట్టణంలో నిర్వహిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను మిడ్జిల్ మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు మంద భీమ్ రాజ్ తెలిపారు. ప్రజాసక్షణం కోసం నిరంతరం కృషి చేస్తున్న జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి ఏర్పాటు చేసిన సభకు అన్ని గ్రామాల అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్, బి ఆర్ ఎస్, కార్యకర్తలు మహిళా సంఘం నాయకులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు ఎన్ని కుట్రలు కుతంత్రాలకు పాల్పడిన రాష్ట్రంలో ఏర్పడే ప్రభుత్వం బి ఆర్ ఎస్ అని తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలో ఖానాపూర్ గ్రామనికి చెందిన మహమ్మద్ కరీమ్ ఖాన్(32) అకస్మాత్తుగా మరణించారు. మృతికి సంతాపం తెలిపిన యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, ముస్తాఫా, శేఖర్, వెంకటయ్య, రమేష్, నారాయణ, నర్సింలు, రుక్కు, పూజారి శేఖర్, ఆశం, మల్లేష్, సత్యం, రాము,నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

పనులకు నోచుకోని
లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్

- కానరాని ఆరోగ్య తెలంగాణ
- ఇంటికి ఇద్దరికి రోగాలు
- 2018లో ఇచ్చిన అమలుకు నోచుకోని హామీలు
- నేడు కేసీఆర్ జడ్చర్ల వస్తున్న సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 2018 ఎన్నికలకు ముందు జడ్చర్లకు వచ్చిన సందర్భంగా ఆయన అనేక వాగ్దానాలు ఇచ్చారు.ఇచ్చిన వాగ్దానాలలో ఏ ఒకటి అమలు కాలేదు. ముఖ్యంగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో అత్యంత ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను పూర్తి చేయడం ద్వారా 20 లక్షల ఎకరాల సాగు నీరు అంది స్తామన్నారు. ముఖ్యంగా ఏడాది లోపు పూర్తి చేస్తామన్నారు. ఇప్పటి వరకు ఈ ఎత్తిపోతల ద్వారా కాల్వలు పూర్తి చేయకపోగా చుక్క నీరు కూడా పంట పొలాలకు చేరలేదు. ముఖ్యంగా ఆరవ రిజర్వాయర్ లక్ష్మీదేవిపల్లి నిర్మిస్తారో లేదో కూడా తెలియడం లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు అత్యంత ప్రతిష్టాత్మ కమైనదన్నారు. కంటి వెలుగుతో పాటు పన్ను, గొంతు, ముక్కు, చెవితో పాటు శరీరంలోని ప్రతి బాగం పరీక్ష చేసి కంప్యూటర్‌లో ప్రతి ఒకరి ఆరోగ్య స్టేటస్ పెడతామన్నారు. ఇప్పుడు పాలమూరులో రోగం లేని వ్యక్తులు లేరు. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యానికి సంబంధించిన వాటిలో ఏ ఒకటి అమలు కాలేదు.

పాలమూరు అంటేనే కరువు, వలసలకు పేరుగాంచింది. తెలంగాణ రాష్ట్రంలో పాలమూరు పచ్చపడేలా చేస్తామని హామీ ఇచ్చారు. అధికారిక లెక్కల ప్రకారం నేటికీ 10 లక్షల మంది వలసలు పోతుంటారని తెలుస్తోంది. వనపర్తి జిల్లా ఖిలాఘనపూర్, మక్తల్, నారాయణపేట, నాగర్‌కర్నూల్ జిల్లాల నుండి వలసలు అధికంగా ఉంటాయి. వలసల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తామన్నారు. ఇంత వరకు జర్నలిస్టుల కోసం అధికార బీఆర్ఎస్ పార్టీ ఎటువంటి పాలసీని తీసుకరాలేదు. డబల్‌బెడ్‌రూములు, జర్నలిస్టు బందు వంటివి వీరికి అందడం లేదని పలువురు తెలిపారు. బహిరంగ సభకు వచ్చిన 60 వేల ప్రజల సమక్షంలో ఆశాలు, అంగన్‌వాడీల వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదు.

మరిచిన సంక్షేమం : 2014లో అధికారంలోకి వచ్చిన సందర్భంగా ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలను ఇచ్చింది.ఇచ్చిన వాటిలో ఏ ఒక్కటి అమలు చేయలేదు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. 9 ఏళ్లయినా 40 శాతం పనులయినా పూర్తి కాలేదు. ఇక దళితులకు భూమి లేదని పేదలకు మూడు ఎకరాల సాగు భూమి ఇస్తామన్నారు. 40 వేల మంది భూమి లేని వారు ఉన్నారని సమగ్ర సర్వే చెబితే... తెలంగాణ ప్రభుత్వం కేవలం 16 వందల మందికి మాత్రమే సాగు భూమి ఇచ్చింది. 2018 నిరుద్యోగ బృతి ఇస్తామని చెప్పారు. అదీ ఇప్పటి వరకు అమలు కాలేదు. ఇక నోటిఫికేషన్ల విషయంలోనూ.. యువతకు అన్యాయం చేశారు. లోపబూయిష్టమైన విధానాల వల్ల నోటిఫికేషన్లు ఆగిపోతున్నాయి.తండాలకు బీటి రోడ్లు వేయిస్తామన్నారు.తండాలను పంచాయితీలు చేశారు తప్ప తండాలలో మౌళిక వసతుల ఏర్పాటులో వివక్ష చూపుతున్నారు. 57 ఏళ్లు నిండిన ప్రతి వృద్ధునికి రెండు వేల ఫించన్లు ఇస్తామని చెప్పారు. 61 ఏళ్ల వయసు దాటుతున్నా ఫించను ఇవ్వడ లేదని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పాలమూరుపై దృష్టి పెట్టండి సారూ...

జిల్లాలో నెలకొన్న సమస్యలపై దృష్టిపెట్టండి సారూ... ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో డబల్‌బెడ్ రూములు లేక పూరిగుడిసెల్లో నివసిస్తున్నారు. ఐదు అధికారిక లెక్కల ప్రకారమే ఐదు లక్షల మందికి సొంతిళ్లు లేవు. వీరిని దృష్టిలో ఉంచుకొని సొంతింటి కోసం చర్యలు తీసుకోవాల్సి ఉంది. పాలమూరు రంగారెడ్డితో పాటు కెఎల్ఐ, బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టుల నుండి పూర్తి స్థాయిలో సాగు నీరు అందాలంటే పిల్ల కాల్వలలను తీయాల్సి ఉంది.గతంలో ఈ జిల్లా ఎంపిగా గెలిచిన మీరు సొంత జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పలు పార్టీలు, ప్రజాసంఘాల వారు కోరుతున్నారు.

> సాధించుకున్న తెలంగాణలో వలసలు పోయిన కూలీలు తిరిగి పాలమూరు రావాలి. 14 నియోజకవర్గాలలో 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తాం. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ద్వారా నార్లాపూర్ మొదలుకొని లక్ష్మీదేవి వరకు రిజర్వాయర్లు పూర్తి చేసుకొని పాలమూరు పచ్చపడేలా ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. ఎవరైనా ఆరోగ్యపరమైన సమస్యలతో ఆస్పత్రి వస్తే ఆయన శరీరం స్టేటస్ పూర్తిగా రికార్డులో ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. 2018 సెప్టెంబరులో జడ్చర్లలో ఎన్నికలకు ముందు జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలలో ఏవీ అమలు కాలేదని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు.

వానకాలం వారి ధాన్యాన్ని తరుగు లేకుండా తీసుకోవాలి

నవతెలంగాణ -మహమ్మదాబాద్

గత యాసంగి వారి ధాన్యాన్ని తరుగు పేరిట రైతులను నిలువున ముంచిన రైస్ మిల్ యాజమాన్యాలు జిల్లా రైతు సంఘం నాయకులు అన్నారు.మంగళవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారికి ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ.వానకాలం వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా వచ్చే వడ్లను రైస్ మిల్ యజమానులు ఎలాంటి తరుగు లేకుండా రైతుల నుండి వడ్లు తగ్గించకుండా అన్ని షర్తులకు ఒప్పుకునే రైస్ మిల్లు యజమానులకు అగ్రిమెంట్లు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం తరపున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు గుండాల నరసింహులు, సహాయ కార్యదర్శి బాల్ రెడ్డి, జిల్లా నాయకులు ప్రశాంత్ రెడ్డి, పి అంజిలయ్య, జే అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల అసెంబ్లీ మైనారిటీ సెల్ ఇంచార్జి గా ఎండీమొయినుద్దీన్

నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ గా నవాబ్ పేట మండలంలోని కాకర్లపహడ్ గ్రామానికీ చెందిన మొయినుద్దీన్‌ను నియమిస్తు రాష్ట్ర మైనారిటీ అద్యక్షులు షేక్ అబ్దుల్లా సోహైల్ నియమక పత్రం జారి చేసారు.

విద్యుత్ ఏఈ లైన్మెన్ పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ- హన్వాద

మండల పరిధిలోని గుండాల గ్రామంలో ఉచిత విద్యుత్ కింద ఎస్సీ ఎస్టీ ట్యాగ్లో 67 మంది పేర్లు ఉన్న బలవంతంగా విద్యుత్ చార్జీలు వసూలు చేస్తున్నారని అందుకు విద్యుత్ ఏ ఈ లైన్మెన్ లపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా విద్యుత్ ఎస్సీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య, కెవిపిఎస్ మండల అధ్యక్షులు మొగులయ్య హనుమప్ప రంగప్ప పెద్ద మొగులయ్య తో పాటు కలువురు పాల్గొన్నారు

రేషన్ బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం లేదు : తహసీల్దార్

నవతెలంగాణ- బాలానగర్

ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా అందిస్తున్న చౌకధర దుకాణం ద్వారా బియ్యం లో ప్లాస్టిక్ బియ్యం లేవాని తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు మంగళవారం బాలానగర్ మండల పరిధిలోని సూరారంరేషన్ షాపులో వినియోగదారులు తీసుకున్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం వచ్చావని పరీక్షించి తాహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా తాహసీల్దార్ వెంటనే స్పందించి జిల్లా అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. సూరారం గ్రామంలో రేషన్ లబ్దిదారుల దగ్గర ప్లాస్టిక్ బియ్యం అని ఆందోళన చేశారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ మిడ్జిల్

ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు చూసి, గ్రామాలు అభివృద్ధి చెందుతున్నందుకు కాంగ్రెస్, బీజేపీ నాయకులు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. మిడ్జిల్ మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఉప సర్పంచ్ భర్త సత్యనారాయణ, బీజేపీ వార్డు సభ్యుడు కృష్ణ, దళిత మోర్చ మండల అధికార ప్రతినిధి ఎల్లయ్య, మంగళి కృష్ణ ,ఎంకి నర్సింహ,బత్తుల పర్వతయ్య, రామచేంద్రి, తదితరులను బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బరిగెల సుదర్శన్,జెడ్పీటీసీ శశిరేఖ బాలు,జిల్లా నాయకులు. సుధా బాల్ రెడ్డి, నాయకులు ప్రతాప్ రెడ్డి, జైపాల్ రెడ్డి, నాయకులు రాజశేఖర్ రెడ్డి నర్సింహ, దశరతం, బాలస్వామి, గంగాధర్,చంద్ర మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా హేమ సముద్రం

- 365 రోజులు చెరువులు నీటితో కళకళలాడేలా చేస్తాం
- మత్స్యకారులందరికీ ఐడీ కార్డులు ఇస్తాం
- రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు,శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేయడమే కాకుండా... అన్ని చెరువులను నింపి మత్స్యకారులకు అండగా నిలుస్తామని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గ్రామాల్లో అన్ని కులవృత్తులు తిరిగి పూర్వ వైభవం సంతరించుకునేలా చేయడమే తమ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. నూతనంగా ఎంపికైన హన్వాడ మండలం ఇబ్రహీంబాద్ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కే వెంకట్ రాములు, కార్యదర్శి పాలమూరి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు ఎర్ర వెంకటయ్య సహా సభ్యులు కే బాలరాజు, జంగంపల్లి చిన్న రామయ్య కావలి అంజలమ్మ కావలి మాసమ్మ కే పుల్లయ్య తదితరులు మంగళవారం నాడు మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలువగా వారిని ఆయన అభినందించారు. అనంతరం మంత్రి మాట్లాడారు... హన్వాడ మండలంలో పెద్ద చెరువు అయిన హేమ సముద్రంను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మారుస్తామని... తద్వారా 365 రోజులు కృష్ణ నీటితో కళకళ లాడేలా చేసి మత్స్యకారులు, ఇతర కులవృత్తుల వారందరికీ అండగా ఉంటామన్నారు. మత్స్యకారులకు ఐడీ కార్డులను అందిస్తామని, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని తెలిపారు. ఇప్పటికే సాధ్యమైనంత మేర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని భవిష్యత్తులో ఊహించని విధంగా ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. మాజీ ఎంపీటీసీ వన్నాడ అంజన్న, మాజీ అధ్యక్షుడు యాదయ్య, బాలిరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

అటహాసంగా బతుకమ్మ వేడుకలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి డిగ్రీ పీజీ కళాశాలలో అటహాసంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించినట్లు అకాడమిక్ డైరెక్టర్ రజినీకాంత్ తెలిపారు. మంగళ వారం బతుకమ్మ వేడుకలలో ఆయన మాట్లాడుతూ బతుకమ్మ యొక్క విశిష్ట తను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఆట పాటలతో అందర్నీ అలరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ విశ్వనాథం కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ గుడిలో అనిరుధ్ రెడ్డి పూజలు..

బాలానగర్ : బాలానగర్ మండలంలోని తిరుమలగిరి గ్రామపంచాయతీ పెద్దభావి తండాలో పలుగు మీది తాండా ఉన్న శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియమ్మ యాడి దేవాలయాలను దర్శించుకుని టిపిసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్ రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శంకర్ నాయక్,యూత్ అధ్యక్షుడు రాఘవేందర్ యాదవ్,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయ హతీరాం నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ నాయక్, సీనియర్ నాయకులు ఆది రమణారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, అరుణ్‌కుమార్ రెడ్డి,హర్సింగ్ నాయక్, తిరుమలగిరి గ్రామ అధ్యక్షుడు శేఖర్, డిప్యూటీ సర్పంచ్ అంబర్సింగ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, రఫీక్,సూర్య నాయక్, భాస్కర్ నాయక్, గ్రామ అధ్యక్షుడు బాసు నాయక్, గ్రామ అధ్యక్షుడు చెన్నయ్,మోహన్ నాయక్, తౌర్య నాయక్,గోపాల్ నాయక్, హన్మంతు నాయక్, తిరుమలయ్య హేద నాయక్, రమేశ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి

మిడ్జిల్ : కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి అన్నారు .మంగళవారం మండలం లోని మసు గుండ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన అరు గ్యారంటీ లను ప్రజలకు వివరించాలని మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనం పల్లి అనిరుధ్ రెడ్డినీ భారీ మెజార్టీ తో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ రెండు నెలలు కష్టపడి పనిచేసే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో , జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, మిడ్జిల్ ఎంపీటీసీ ఎండీ గౌస్, మల్లికార్జున్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హరి గౌడ్, అధ్యక్షుడు శ్రీశైలం నాయకులు సత్యం గౌడ్,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ-గండీడ్

ఉమ్మడి గండీడ్ మండల పీఏసీఎస్ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి పై సొసైటీ కార్యవర్గ సభ్యులు మంగళవారం అవిశ్వాస తీర్మానం జిల్లా కోపరేటివ్ అధికారికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సత్యనారాయణ రెడ్డి,రామ్ రెడ్డి, అశోక్ గౌడ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

జడ్చర్లలో అభివృద్ధి శూన్యం

- అభివృద్ధికి నోచుకోని రాజాపూర్, దోనూర్ దత్తత గ్రామాలు
- ఎన్నికల జిమ్మిక్కుల్లో బాగమే దళిత, బీసీ బందు
- బీఆర్ఎస్ మానిపెస్టోను ఎవరు నమ్మరు
- కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిరుధ్‌రెడ్డి

> తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో బీఆర్ఎస్ నాయకులు ఈ ప్రాంతానికి చేసింది శూన్యం. దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామని గొప్పలు పలికిన నాయకులు ఆగ్రామాలలో కనీసం మౌళిక వసతులనయినా ఏర్పాటు చేయలేదు. రియల్‌ఎస్టేట్, భూ సెటిల్‌మెంట్లు చేసి కొట్లు దండుకున్నారు తప్ప ఈ ప్రాంతానికి ఒరగబెట్టేందేమి లేదు. దళిత, బీసి బందు వంటివి కేవలం ఎన్నికల్లో ఓట్లకోసమే పెట్టారు. కాంగ్రెస్ మానిఫెస్టోను చూఇ హడావుడిగా బీఆర్ఎస్ తన ప్రణాళికను ప్రకటించింది. అభివృద్ధి చేయకుండా ఇప్పుడు మానిఫెస్టోను ప్రకటించినా ఓటర్లు నమ్మే ప్రసక్తే లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిరుధ్‌రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో జరుగుతున్న ప్రచారంలో బాగంగా ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.
>
> నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవ : అభివృద్ధిలో తెలంగాణ బ్రాండ్ ఇమేజీగా దూసుకెల్తోందని ప్రచారం చేస్తున్నారు. మీరు ఏమంటారు. ?

అనిరుధ్ : ప్రచారం ఎవరు చేస్తున్నారు. వారి కార్యకర్తలు చేస్తే.. అది అభివృద్ధి అనిపించుకోదు కదా... ఎక్కడ అభివృద్ధి చేశారో ఎమ్మెల్యే గాని మంత్రులు గాని చూయించగలరా.. .పాలన పాదర్శకంగా ఉండాలి. సొంత పార్టీవారికే పథకాలు తాయిలాలు అన్నట్లుగా ఉంది మన నేతల వ్యవహారం.



నవ : పాలమూరు రంగారెడ్డి వంటి బారీ ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా సాగునీరు ఇస్తున్నారు కదా ?

అనిరుధ్ : ఎక్కడ ఇస్తున్నారు. ప్రాజెక్టును పూర్తి చేశారా...ఆరవ రిజర్వాయరు ఉంటుందో లేదో తెలియదు. ఉద్దండపూర్, కర్వేనా, వట్టెం, ఏదల ఇప్పకీ పూర్తి కాలేదు. సాగు భూములకు నీరించించేందుకు పిల్ల కాల్వలు పూర్తి చేయలేదు. రిదే రీతిగా పనులు జరిగితే మరో ఐదేళ్లయినా.. ప్రాజెక్టు పూర్తి అయ్యే అవకాశాలు లేదు. పూర్తి కాని ప్రాజెక్టుకు సిఎం శంకుస్థాపన చేసి హడావుడి చేశారు.

నవ : దళిత, బీసి బందు వంటి పథకాలు తీసుకొచ్చారు కదా ?

అనిరుధ్ : ఎంత మందికి దళిత బందు ఇచ్చారు. ఎన్నికల కోసం తప్ప నిజమైన దళితులకు దళిత బందు అందజేశారా..ఎన్నికలకు ముందు ఓటర్లను ప్రభావితం చేయడానికే ఈ పథకాన్ని తెచ్చారు. దళిత యువత, నిరుద్యోగులకు ఒక శాతమైనా అందలేదు.బీసీ , ఎస్టీ వంటి పథకాలు సైతం అందని మావిగానే మిగిలినాయి. ఒకటో రెండో వచ్చినా గులాబీ కండువా కప్పుకున్న వారికే ఇస్తున్నారు. రాజకీయాల కతీతంగా పథకాలు ఇచ్చినప్పుడే ప్రజాస్వామ్యంలో పేదలకు న్యాయం జరుగుతోంది. గొర్రెల పెంపకం దారుల నుండి జనవరిలో డీడీలు కట్టుకున్నారు. ఇప్పటివరకు గొర్రెల పంపిణీ జరగలేదు. 57 ఏళ్లుదాటిన ప్రతి వృద్ధునికి ఫించను ఇస్తామని చెప్పారు. 61 ఏళ్ల దాటినా... ఫించను రావడం లేదు.

నవ : నాయకుల వ్యవహారయ శైలీ ఎలా ఉంది ?

అనిరుధ్ : నాయకులు పక్షపాత దోరణితో వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా జడ్చర్ల పట్టణ కౌన్సిలర్ వీదిగుండాల దాడలకు పాల్పడుతున్నారు. ఎవరైనా ఎదురు తిరిగితే.. వారిపై దాడులు చేస్తూ..భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. దాడుల వెనక ఎమ్మెల్యే హస్తం ఉంది. మా దగ్గర అన్ని సాక్ష్యాలు ఉన్నాయి. సరైన సమయంలో అన్ని బయట పెడతాము. నాయకులు భూ మాఫియాగా మారారు. గైరాన్,దేవాదయ, పోరంపోగు వంటి భూములను కబ్జా చేసుకుంటున్నారు.

నవ : భూ నిర్వాసితులకు సరైన న్యాయం జరిగిందనుకుంటున్నారా...

అనిరుధ్ : నూటికి నూరు శాతం న్యాయం జరగలేదు. ముఖ్యంగా ఉద్దండపూర్, కర్వేనా వంటి గ్రామ నిర్వాసితులకు ఎకరాకు రూ. 3 లక్షలు ఇచ్చారు. అదే భూమి ఇప్పుడు ఎకరా కోటి రూపాయల విలువ వచ్చింది. కొందరు అయితే 30 నుండి 50 ఎకరాలు కోల్పోయినారు. అనేక మంది రైతులు భూములు లేక రోడ్డున పడ్డారు.

నవ : మీరు అధికారంలోకి వస్తే.. ప్రజలకు ఇచ్చే బరోసా ఏంటి ?

అనిరుధ్ : మేము అధికారంలోకి రాగానే పరిహారం ముందు ప్రక్షాలన చేస్తాం. నష్టం జరిగిన వారికి సరైన న్యాయం చేస్తాం. ప్రజలు ఒక సారి ఆలోచించండి.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను మరువద్దు. తల్లి సోనియమ్మకు రుణపడి ఉన్నాం?ఈసారి తెలంగాణలో కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉండాలని కోరుతున్నాం.

తరుగు తీయకుండా కొనుగోలు చేసే మిల్లర్లతో ఒప్పందం చేసుకోవాలి



నవతెలంగాణ - మహమ్మదాబాద్

జిల్లా ప్రభుత్వ యంత్రాంగం వానకాల వరి పంటను రైస్ మిల్ యజమానులు తరుగు తీయకుండా ఎవరు కొనుగోలు చేయడానికి ముందుకు వస్తారో వారితో ఒప్పందం చేసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జై నర్సింహులు డిమాండ్ చేశారు. మంగళవారం సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత యాసంగి పంట సందర్భంగా రైస్ మిల్ యాజమాన్యాలు రైతులను దోపిడీకి గురిచేసి లక్షల రూపాయలు ఆధారి సంపాదించుకున్నారని వారు ఆరోపించారు. తరుగు పేరుతో జిల్లాలోని రైస్ మిల్లర్లందరూ కుమ్మక్కై వేల క్వింటాళ్ల ధాన్యాన్ని అక్రమంగా ఆర్జించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని తీసుకుపోతే రైస్ మిల్లర్లు తరుగు పేరుతో దోపిడీ చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత వానకాలం వరి పంట ధాన్యాన్ని తరుగు లేకుండా ఏ రైస్ మిల్ యాజమాన్యాలు అయితే తీసుకుంటాయో వారికే కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జి. నర్సింలు సహాయ కార్యదర్శి జే బాల్ రెడ్డి.జిల్లా నాయకులు ఆర్.ప్రశాంత్ రెడ్డి పి. అంజిల య్య జె. ఆంజి లయ్య పాల్గొన్నారు.

6 గ్యారెంటీలపై కాంగ్రెస్ ప్రచారం ..

మహబూబ్ నగర్ : కాంగ్రెస్ పార్టీ రూపొందించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లులు తిరుగుతూ వివరిస్తున్నారు. మంగళవారం మహబూబ్ నగర్ చిన్నదర్ పల్లి 15వ. 42వ వార్డులో కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా నిర్వహించారు.. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎం శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ . వచ్చి 15వ. వార్డులో ఉన్న ఓటర్లకు కాంగ్రెస్ ప్రకటించిన 6.గ్యారెంటీలు ప్రజలకు జీవితంలో వెలుగు నిండుతుందని తెలిపారు. రాష్ట్రంలో బి.ఆర్. స్ ఆగడాలు, మరి ఎక్కువ అనవి అన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఆరు పథకాలు కాంగ్రెస్ పార్టీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు పేద మధ్యతరగతి వారికి మేలు చేసేలా ఉన్నామని కొన్నియాడారు. ఇలాంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ మాత్రమే అమలు చేస్తుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందంటే నెరవేరుస్తుంది అన్నారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు వాగ్దానం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు



100.రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో: మహబూబ్ నగర్ జిల్లా ప్రచార కార్యదర్శి పట్టణ అధ్యక్షులు లక్ష్మీ యాదవ్. జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి. పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ. అసెంబ్లీ ప్రెసిడెంట్ చంద్ర శేఖర్. ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎర్రుల నాగరాజు. రమేష్ నాయక్. ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు బండి మల్లేష్. తిరుపతయ్య. రమేష్ నాయక్. ప్రెసిడెంట్ అవేజ్. టౌన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ జహీర్.అంజనేయులు రమేష్ .కాదర్. మోయిజ్. మరియు పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



సంతకాల సేకరణ

ఆత్మకూరు : వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అమరచింతలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.అజయ్ మాట్లాడుతూ. దళితుల రాజ్యాంగ హక్కుల సాధనకై డిసెంబర్ 4న చలో ఢిల్లీ.కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా దేశవ్యాప్తంగా దళితుల సమస్యలు కేంద్రం దృష్టికి తీసుకుపోయే విధంగా మన దేశ ప్రథమ పౌరుడైన రాష్ట్రపతికి కోటి సంతకాలు సేకరించి అందజేయన్నట్లు వివరించారు ప్రవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అడ్మిషన్స్ సందర్భంగా విద్యా హక్కు చట్టం ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ ను ఆపాలని, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్షలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని డిమాండ్ల సాధనకు తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు.ఎస్ ఈ.శ్యాంసుందర్, నాయకులు ఏ.బుచ్చన్న. రైతు సం ఘం జిల్లా నాయకులు.ఏస్.సి. అరుణ్, ఎస్. రవికుమార్, ప్రకాశం. , నిశా ంత్, తిరుమలి శ్రీనివాసులు.తదితరులు పాల్గొన్నారు.

మెటీరియల్ అందజేత



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని మెడికల్ అండ్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్లో మంగళవారం ఏఎన్ఎం రెగ్యులర్ పోస్టులకు ప్రిపేర్ అవుతున్న కాంటాక్టు ఏఎన్ఎంలకు డాక్టర్ సాయినాథ్ రెడ్డి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ తన సొంత ఖర్చులతో వారికి కావాల్సినటువంటి మెటీరియల్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మోహన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రవిశంకర్ , డిప్యూటీ డీఎంహెచ్వో శ్రీనివాసులు , ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



పెబ్బేరు : ప్రస్తుత కాలంలో చిన్న కుటుంబాలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్న తరుణంలో ఉమ్మడి కుటుంబం ఆవశ్యకతను చాటుతూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వట్టిపల్లి వంశస్తులు పెబ్బేరు మండలంలోని రాంపురం గ్రామంలో గత ఆదివారం ఏడు తరాలకు చెందిన వట్టిపల్లి వంశస్థులు దాదాపు 180 మంది ఒకే చోటకు చేరుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ఉమ్మడి కుటుంబాలకు ఆదర్శంగా నిలిచారు. ఒకరిని ఒకరూ ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆటపాటలతో సంతోషంగా గడిపారు. ప్రస్తుతం ప్రతి కుటుంబాలలో వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను అత్తమామలను పట్టించుకునే పరిస్థితి లేదు అలాంటిది తామంతా ఒకటిగా ఉండి అందరికీ ఆదర్శంగా నిలిచారు.

విద్యుత్ సరఫరా చేయాలని ధర్నా

వనపర్తి రూరల్ : విద్యుత్ సరఫరా చేయాలని మల్లాయపల్లి, చందాపూర్ గ్రామాల రైతులు మంగళవారం చందాపూర్ మెయిన్ రోడ్ పైన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 15 రోజుల నుంచి రైతులకు విద్యుత్‌ను సరిగా ఇవ్వడం లేదని వరి పంట చివరి దశలో ఉన్నాయని, ఆరు గాలం శ్రమించి చివరి దశలో ఇదేం పరిస్థితిని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాగే ఉంటే తమ బతుకులు రోడ్డున పడతాయని ఆందోళన చెంది రైతులంతా కలిసి ధర్నా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇకనుంచి విద్యుత్ సరఫరాను సక్రమంగా చేయాలని రోడ్డుపై బైఠాయించామని తెలిపారు



ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి

- కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి రూరల్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను వనపర్తి జిల్లాలో పారదర్శకంగా నిర్వహించేందుకు మీడియా తనవంతు సహకారం అందించాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ కోరారు. మంగళవారం కలెక్టొంట్ ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ తిరుపతి రావు తో కలిసి మీడియా సమావేశం నిరహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వనపర్తి జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఇప్పటి వర కు చేపట్టిన చర్యలు, ఇంకా రాబోయే రోజుల్లో చేపట్ట నున్న అంశాలపై మీడియా ప్రతినిధులకు వివరించారు. ఎన్నికలు పారదర్శకంగా జరగాలంటే మీడియా కీలక పాత్ర పోషి ంచాల్సి ఉంటుందన్నారు. మీడియా సెంటర్ లో కల్పించిన మౌలిక సదుపాయాలు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరింగ్ కమిటీ బాధ్యతలు, మీడియా బాధ్యతలను కలెక్టర్ ఒక్కొక్కటిగా వివరించారు.అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తయిన యువత ఇంకా ఎవరైనా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోలేకుంటే ఇప్పటికైనా అవకాశం ఉందని, నామినేషన్ ఉపసంహరణ తేదీన వరకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దివ్యాంగులు , 80 సంవత్సరాల వయస్సు పూర్తయిన వారికి అవసరం అనుకుంటే, ఇంటి నుంచి రాలేని వారికి ఫారం- 12 డీ బీ.ఎల్.ఓ ల ద్వారా ఇవ్వడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకున్న వారికి వారి ఇంటివద్దనే ఓటు వేసే విధంగా అవ కాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఎక్క డైనా సమస్యలు ఉంటే వెంటనే ఫిర్యాదు చేసేందుకు సి విజి ల్ యాప్ అందుబాటులో ఉందన్నారు. సీ. విజిల్ యాప్ ఎలా పని చేస్తుందో ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. 1950 రోల్ ఫ్రీ లేదా గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలి పారు. రాజకీయ పార్టీలకు ప్రచారం చేసుకునేందుకు అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ముందస్తు అనుమతి ఇచ్చేందుకు యం.సి.సి.





అదేవిధంగా ఎం.సీ .ఎం.సీ. సర్వం సిద్ధంగా ఉందని తెలిపారు. సువిధ యా ప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారామ్, ప్రిం ట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా స్టాఫ్ రిపోర్టర్లు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహిద్దాం

- మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్‌రెడ్డి

మదనాపురం : మదనాపురం మండల కేంద్రంలో ఈ నెల 20 వ తేదీన బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించుకుందామని మార్కె ట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్‌రెడ్డి అన్నారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో మంగవారం గ్రామస్తులతో మహిళలతో సమావేశమై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సాంస్కృతిక రీత్యా ప్రతీఏటా ఎంతో అంగరంగ వైభవంగా వేడుకలను జరుపుకుంటామని వెల్లడి ంచారు. ఇప్పుడు కూడా అదే మాదిరిలో బతు కమ్మ సంబరాన్ని జరుపుకుందామని అందరూ పాల్గొ ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్ర మంలో మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, సర్పంచ్ శివశంకర్,



మదనాపురం బీఆర్ఎస్ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్, నాయకులు మహదేవన్ గౌడ్, శ్రీనివాసులు, ప్రవీణ్ చారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగులకు సన్మానం

నవ తెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలో ఇటీవల తెలంగాణా ప్రభుత్వం వెలువడించిన కానిస్టేబుల్ ఉద్యోగ ఫలితాలలో పెబ్బేరు మండల పరిదిలో అర్హత సాదించిన అంజనేయులు, సుప్రజ్యోత్స్న, సురేష్,ఉమామహేష్ లను,అలాగే హెల్త్ డిపార్మెంమంట్లో ఉద్యోగం సాధించిన కారుపాకుల వెంకటేష్‌లను శ్రీ కృష్ణ యాధవ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ జీవితంలో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ముందు తరాలకు ఆదర్శంగా నిలుస్తూ వారి భవిష్యత్‌కు విలువైన సూచనలు ఇస్తూ మీ కుటుంబాలకు మన యాధవ కమ్యూనిటీకి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి,12వ వార్డ్ కౌన్సిలర్ సుమతీ ఎల్లయ్య, కేతన్ కుమార్ (డి.ఇ.), ఉపాధ్యాయులు దుర్గప్రసాద్,మోహన్ కుమార్ శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు తొండ వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి నాగరాజు, రామకృష్ణ,మేకల ఎల్లయ్య,బుర్రమోని రాములు,వెంకట్ స్వామి, జి.వి.మహేష్, భగవంతు, నగేష్,మేకల నాగరాజు, బీసీ.వెంకటేష్, బాలరాం, రాజశేఖర్, మహేష్, రమేష్, జీవీ రాఘవేంద్ర, కుర్వ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో విస్తృతంగా వాహనాల తనిఖీ

- పట్టుబడ్డ మద్యం, నగదు

వనపర్తి రూరల్ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన జిల్లా చెక్‌పోస్ట్ లను వనపర్తి జిల్లా పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా వనపర్తి జిల్లాలో ఒక లక్ష 93 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. పెబ్బేరు మండలం నందు కొల్లాపూర్ చౌరస్తా చెక్‌పోస్ట్ దగ్గర 13 వేల వనపర్తి రూరల్ పిఎస్ పరిధిలోగల మరి కుంట దగ్గర 60 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తెలిపారు. పెబ్బేరు మండలం కొల్లాపూర్ చౌరస్తా దగ్గర చెక్‌పోస్ట్ నందు ఒక వ్యక్తి నుంచి 1,33,000 , ఆత్మకూరు, శ్రీరంగాపూర్, రేవెల్లి, పెబ్బేర్, గోపాల్పేట్, వనపర్తి టౌన్ నందు 191 లీటర్ల మద్యం ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటు ందని, మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ.50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు ఆధా రాలను చూపాలని తెలిపారు.లేని యెడల నగదు, ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇప్పటివరకు 913 లీటర్ల మద్యాన్ని స్వాదిన పరుచుకున్నమని, వాటి విలువ రూ.5,54,670/- ఉంటుంది.రూ. 29,53,290/- ల క్యాష్, సీజ్ చేయడం జరిగిందని , ఎన్నికలను స్వేచ్ఛ , నిష్పక్షపాతముగా నిర్వహించడమే లక్ష్యంగా వనపర్తి జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తున్నదని తెలిపారు.



గ్రామానికి ..
మంచి పేరు తీసుకురావాలి : జెడ్పీటీసీ

- బాధితులను పరామర్శించిన జెడ్పీటీసీ



మదనాపురం : కష్టపడి సాధించుకున్న ఉద్యోగంతో గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు. మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామ వెంకటన్న గౌడ్ కుమారుడు సందీప్ గౌడ్ కానిస్టేబుల్ ఉద్యోగాన్ని పొందిన సందర్భంగా మంగళవారం ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వెంకట్రాంరెడ్డి, డ్రైవర్ శేఖర్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీటీసీ కావలి రాములు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు శాంత మూర్తి, నాయకులు బ్రహ్మయ్య చారి, బోయిని శీను, యాదయ్య, వడ్డే శ్రీను, మక్బుల్, చెన్నారెడ్డి, ఇమామ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీమాత ఉత్సవాలు

ఆత్మకూరు : ఆత్మకూరు మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణులు మంగళవారం వాసవీదేవిని గాయత్రీ మాతగా అలంకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గాడి లక్ష్మీనారాయణ దంపతులు అమ్మవారి సన్నిధిలో మహిళలకు ప్రత్యేక బహుమతులు ఎంపీపీ బంగారు శ్రీనివాసులు చేతుల మీదగా అందజేశారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

కనుమరుగవుతున్న కులవృత్తులను కాపాడాలి

- రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు - కుమ్మరి సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

నారాయణపేటటౌన్ : తెలంగాణ కుమ్మర సంఘం నారాయణపేట జిల్లా జనరల్ బాడీ సమావేశం భగత్ సింగ్ భవన్‌లో దత్తు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు హాజరై మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో కులవృత్తులు కూడు పెట్టడం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీలు కులవృత్తులను ధ్వంసం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణలో భాగంగా కులవృతులు కనుమరుగయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కులవృత్తులను కాపాడాలన్నారు. నూతన సాంకే తికను అందించి కులవృత్తుదారులను ఆదుకోవాలని కోరా రు. ప్లాస్టిక్ , అల్యూమినియం వస్తువులను నిషేధించి, కుమ్మ రులు తయారు చేసిన మట్టి వస్తువులనే వాడే రకంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అప్పుడే కులవృత్తిదారులకు ఉపాధి లభిస్తుందన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో కులవృత్తిదారులకు క్లస్టర్ ఏర్పాటు చేసి వృత్తి నైపుణ్యం శిక్షణ శిబిరాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలనే కోరారు. అవసరమైన స్థలాన్ని నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వీరయ్య, శ్యాంసుందర్, కాశీనాథ్ మాట్లాడారు. అనంతరం తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా బోయిన్ పల్లి రాజు కుమ్మరి, గౌరవ అధ్యక్షులుగా దత్తు (నారాయణపేట టౌన్), అసోసియేట్ అధ్యక్షులుగా యాదయ్య, (కోస్గి) జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి రాజు ప్రజాపతి (మరికల్) కోశాధికారిగా లింగరాజు దామరగిద్ద, ఉపాధ్యక్షులుగా వీరేష్ మాగనూరు, అంజప్ప మక్తల్, సత్యనారాయణ నర్వ, వెంకటయ్య గుండు మాల్, సహాయ కార్యదర్శిగా చిన్న తిరుపతి, వెంకటేష్, వీరేష్ మాగనూరు, తదితరులతోపాటు 15 మంది జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కుమ్మరి రాజు మాట్లాడుతూ తెలంగాణ కుమ్మరి సంఘాన్ని నారాయణపేట జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేసి కుమ్మరులను చైతన్యం చేసి కుమ్మరుల హక్కుల రక్షణ కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని, తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర ప్రభుత్వ నుంచి కుమ్మరులకు వచ్చే సబ్సిడీలను అందరికీ చేరే విధంగా కృషి చేస్తానని అన్నారు.



మాదాసి కుర్వ సంఘం ఆత్మీయ సమ్మేళనం



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలో మాదాసి కురువ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి పేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నారాయణ పేట రూపురేఖలు మరాయని, నారాయణపేటలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.1000 నుంచి రూ. 2016 రూ. పింఛన్లు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. నారాయణపేటలో రోడ్డు వెడల్పు ,సెంట్రల్ లైటింగ్, మెడికల్ కాలేజి, అక్కడే పెద్ద ఆసుపత్రి, నర్సింగ్ కాలేజి, ప్రతిది బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిందని తెలిపారు. ఇప్పుడిప్పుడే మనం అభివృద్ధి కార్యక్రమాలలో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ సంఘం సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్ కర్నూల్
బుధవారం | అక్టోబర్ 18, 2023 | www.navatelangana.com

బొల్లంపల్లి గ్రామపంచాయతీ సమస్యలు పరిష్కరించాలనీ వినతి..



వెల్దండ : మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ సమస్యలు పరిష్కరించాలని గ్రామ యువకుల ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బొల్లంపల్లి గ్రామపంచాయతీలో ప్రతి కరెంటు స్తంభానికి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, గ్రామ సభ నిర్వహించేటప్పుడు గ్రామంలో ప్రతి వ్యక్తికి సమాచారం ఇవ్వాలని, డ్రైనేజీ లు ఏర్పాటు చేయాలని, రోడ్లకు ఇరువైపులా శుభ్రం చేయాలన్నారు. అదేవిధంగా బొల్లంపల్లి, చల్లపల్లి లో కొంతమేరకు వీధిలైట్లు ఏర్పాటు చేశారని, ఈదమ్మ బండ తండాలో మాత్రం చీకటిమయంతో ఉన్న ముఖ్యమైన స్థలాలలో రెండు నెలలుగా లైట్లు లేకున్నా, ఎవరు పట్టించుకోవడంలేదని, లైట్లు ఏర్పాటు చేస్తామని గ్రామ ప్రజా ప్రతినిధులు లైట్లు తీసుకువచ్చి నెలరోజులు అవుతున్న ఇప్పటివరకు ఏర్పాటు చేయడం లేదని అన్నారు. తండాను చిన్న చూపు చూడడం సరైనది కాదని ఇప్పటికైనా స్పందించి లైట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్,రవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు నిబద్ధతతో నిర్వహించాలి :కలెక్టర్



నవ తెలంగాణ కందనూలు

కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాలను ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు అవగాహన చేసుకొని జిల్లాలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా ప్రతి అధికారి నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ పిఓ,ఎపిఓ లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో అచ్చంపేట, నాగర్ కర్నూల్ నియోజకవర్గాల మండలాల పరిధిలోని ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన శిక్షణ తరగతులకు జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ...... ఎన్నికల విధుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వినియోగించే యం 3 ఈవిఎం మిషన్ల పనితీరుపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ యంత్రాల నిర్వహణపై శిక్షణా తరగతుల్లో పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు పోస్టల్ బ్యాలెట్ అందించే ప్రక్రియ ఈ ఎన్నికల్లో శిక్షణ కేంద్రాల్లోనే అప్పటికప్పుడు పోస్టల్ బ్యాలెట్ ఓటును ప్రణాళిక బద్ధంగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో జరిగే ప్రతి సంఘటనలను నేరుగా జిల్లా, రాష్ట్ర ,జాతీయస్థాయి లో ఎన్నికల అధికారులు వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణ చేస్తారన్నారు. పిఓలు ఏపీవోలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కంపార్ట్మెంట్ లోకి ఏ ఒక్కరూ వెళ్ల కూడదన్నారు. నియోజకవర్గ స్థాయిల్లో జరిగే శిక్షణలోనూ సిబ్బంది తప్పనిసరిగా హాజరై ఎన్నికలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుండి 254 మంది అచ్చంపేట నియో జకవర్గం నుండి 270 మంది ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి నర్సింగ్ రావు డిపిఓ కృష్ణ డీఈఓ గోవిందరాజులు మాస్టర్ ట్రైనర్స్ చంద్రశేఖర్ రాజశేఖర్ రావు ఈవీఎం యంత్రాల నిష్ణాతులు పాల్గొన్నారు.

ఎన్నికల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేసి ఎన్నికల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మండల స్థాయి యంసీసీ అమలు అధికారులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...... ఎన్నికలలలో ఓటర్లను ప్రలోభ పెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా.. మీడియాలో ఫేక్ న్యూస్ ప్రసారమైన, ఓటర్లు ఏదైనా సందేహాల నివృత్తికి, సమాచారం కోసం ప్రజలు సంప్రదించిన వెంటనే స్పందించాలని చెప్పారు. సి - విజిల్ ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించాలన్నారు. ఎక్కడైనా మద్యం, డబ్బులు పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే వెంటనే క్షేత్ర స్థాయిలో ఫ్లయింగ్ స్క్వాడ్ లను అప్రమత్తం చేయాలన్నారు. ప్రతి విభాగానికి వేరువేరుగా రికార్డ్ లను నిర్వహించాలన్నారు. ఆయా బృందాలలో శాసనసభ నియోజకవర్గాల వారీగా విధులు నిర్వహించే అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున అధికారులు ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫ్లైయింగ్‌స్క్వాడ్ అధికారులు ఎన్నికల సంబంధిత ఫిర్యాదులపై స్పందించాలని, మద్యం, నగదు కానుకల పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. కలెక్టరేట్‌లో 1950 కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, సీ విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. ఈ సమావేశంలో యంసిసి నోడల్ అధికారి ఉష శిక్షణ నోడల్ అధికారి నర్సింగ్ రావు, మాస్టర్ ట్రైనర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల కేంద్ర సమీపంలోని ఏవిఆర్ గార్డెన్లో బుధవారం నిర్వహించే మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలోని ఆయా గ్రామాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండల నాయకత్వం కృషి చేయాలి అన్నారు. రాజకీయ బిక్ష పెట్టిన గురువు లాంటి కెసిఆర్ కు ఎమ్మెల్సీ తీవ్ర అన్యాయం చేశారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. రెండుసార్లు ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన పార్టీకి అన్యాయం చేస్తూ మరో పార్టీలో చేరిన వేసి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్లు భూపతిరెడ్డి , వెంకటేశ్వరరావు, అంజయ్య , గోరటి శ్రీను , శ్రీను నాయక్, ఉప సర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపిటిసి కడారి కృష్ణయ్య , నాయకులు దేవేందర్ , శేఖర్ , అశోక్ , జగదీశ్వర్ , ప్రసాద్ తదితరులున్నారు.

స్నేహితునికి ఆర్థిక సహాయం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని కల్వకోల్ గ్రామానికి చెందిన సంతమాల వెంకటస్వామి ఆకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలిసిన తోటి స్నేహితుడు మృతి చెందడం తనకెంతో బాధను కలిగించిందని టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బంట్రోత్ శ్రీనివాసులు అన్నారు. తోటి స్నేహితుడు మృతి చెందిన విషయం తెలవగా వెంకటస్వామి తనతో పాటు 20 సంవత్సరాలు పనిచేసి అనుకోకుండా మరణించడం తనకు ఎంతో బాధను కలిగించిందన్నారు. మృతుడు వెంకటస్వామి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వెంటనే స్పందించి గ్రామంలోని రాజశేఖర్‌కు రూ. 20 వేల అందజేయవలసిందిగా తెలుపగా మంగళవారం మరికొంతమంది స్నేహితులతో కలిసి ఇంటికి వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలిపి వెంకటస్వామి భార్యకు 20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ యువ నాయకులు సంగం రవి, కామ్రేడ్ రాజశేఖర్, అవుట మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 50 వేలకు ఎక్కువ తీసుకువెళ్తే సీజ్

వంగూరు : మణుగూరు ఎలక్షన్ కోడ్ ఉన్న సందర్భంగా 50 వేలకు ఎక్కువ తీసుకువెళ్తే సీజ్ చేయడం ఖాయమని ఉత్తర్వులు ఉన్నాయి కాబట్టి ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై కురుమూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కోడును ఉల్లంగించి ఇష్టానుసారంగా డబ్బులు ఎక్కువ తీసుకువెళ్తే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. ప్రతిరోజు ఏదో ఒకచోట వాహనాలను తనిఖీ చేయక తప్పదని ఆయన సూచించారు. కావున జనాలు ఎలక్షన్ కోడ్ ను దృష్టిలో పెట్టుకొని వ్యవహారాలు చేయాలని ఆయన సూచించారు.

శాలివాహన సంఘం అధ్యక్షులుగా శ్యామ్

తెలకపల్లి : శాలివాహన సంఘం అధ్యక్షులుగా గుండూరు శ్యామ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మంగళవారం తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక శివాలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన శాలివాహన కుమ్మరి సంఘం గ్రామ స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుండూరు శ్యాం కుమార్, ప్రధాన కార్యదర్శిగా జి నారాయణ, కార్యదర్శులుగా యుగేందర్ వెంకటయ్య చిన్నయ్య ఉపాధ్యక్షులుగా యాదయ్య అర్జున్ కోశాధికారులుగా శ్రీశైలం రమేష్ లు ఎన్నికైనట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ వృత్తిదారులు గుండూరి నీరంజన్, సభ్యులు పర్వతాలు, జి.భక్త తుకారాం, జి.ఆనంద్, జి.కిరణ్, జి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

8 సిమెంట్ ,బెంచ్ ల బహుకరణ

కందనూలు : క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణంలోని జ్ఞానేశ్వర వాత్సల్య మందిర్ బాలికల అనాధ ఆశ్రమానికి క్లాస్మేట్ క్లబ్ ప్రతినిధులు వాసా లక్ష్మీ రాఘవేందర్ ఒక బెంచి విసనకర్రల చంద్రకుమార్ ఒక బెంచి జూలూరి హరిత వెంకటరమణ రెండు బెంచీలు రిటైర్డ్ ఇంజనీర్ వీరేశెట్టి రెండు బెంచీలు ఆకారపు చారిటబుల్ ట్రస్ట్ రెండు బెంచీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు వాసా రాఘవేందర్ ప్రతినిధులు లక్ష్మీ రాఘవేందర్ ,నాగం చంద్రమోహన్ రెడ్డి, బుక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని మారేడు మాన్ దిన్నే లో వజ్రాల దస్తగిరి అకస్మాత్తుగా మరణించారు. ఇట్టి విషయాన్ని స్థానిక సర్పంచ్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ 15వేల రూపాయలఆర్థిక సహాయాన్ని చేయవలసిందిగా చెప్పగా. ఆయన ఆదేశాల మేరకు సర్పంచ్ గన్నోజుల సునీత శ్రీకృష్ణమాచారి మృతుని ఇంటికి వెళ్లి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలపి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గన్నోజు సునీత శ్రీ కృష్ణ చారి , గాలి రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బాలయ్య, కో ఆప్షన్ సభ్యులు నారాయణ, వార్డు మెంబర్ బోదస్ నిరంజన్, మహేష్, దాసర్ల శివ, పెబ్బేటి రేనయ్య, సందు జగన్,బందుల నిరంజన్, గంగం సాయిబాబు, కొమ్మ నిరంజన్ మారోజు జనార్ధన్, దశరథం, పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి'

నవ తెలంగాణ- బిజినేపల్లి

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి డిసిసి ఉపాధ్యక్షులు బంగారీ పర్వతాలు అన్నారు. రోజులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గెలుపు కోసం పట్టుదలతో పని చేయాలి. మీ నోట వచ్చే ప్రతి మాట కాంగ్రెస్ పార్టీ పెట్టిన స్కీమ్స్ గురించి మాట్లాడే మాటలుగా ఉండాలి, 6 గ్యారంటీలు, రైతు భరోసా, ఎస్సీ డెకరేషన్, మహిళా డిగ్రీస్ రేషన్, వరంగల్ డిక్లరేషన్, ఏదైనా ఒక దాని గురించి ప్రతినిత్యం మాట్లాడుతూ చెబుతూ ఉండాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ వాగ్దానాలు చేసి మోసం చేసిన స్కీముల గురించి ప్రజలకు చెప్పాలి దళిత ముఖ్యమంత్రి చేయలే, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలే, ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వలే, కేజీ టు పీజీ ఉచిత చదువులు లేవు, రైతు రుణమాఫీ చేయలే, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇప్పటికీ యువత ప్రాణ బలిదానాలు చేసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో నాగర్కర్నూల్ తాలూకా ఉపాధ్యక్షులు శ్రీశైలం, బిజినాపల్లి మండలం అధ్యక్షులు మ్యాతరి సత్యం పాల్గొన్నారు.

సేంద్రీయ ఎరువులతోనే అధిక దిగుబడి

నవతెలంగాణ - తెలకపల్లి

సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడులు సాధ్యమని పాలెం కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాకొండ గ్రామంలో జీవన ఎరువులపై రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా జీవన ఎరువులు ఏర్పాటు ఎలా వాడాలి వాటి ఉపయోగాలు పశువులు తగ్గిపోయిన ఈ కాలంలో ఎరువుల లభ్యం కొరతవల్ల భూసారం తగ్గిపోతుందని ప్రత్యామ్నాయంగా భూమిలో సూక్ష్మజీవులను పెంచడానికి జీవన ఎరువుల (ట్రై కోడర్ మా) వల్ల లబ్ది చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్రవంతి మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ గౌడ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ రావేప్ విద్యార్థులు శివ శ్రావణి అమృత సుమాంజలి నాగహర్ష నర్మదా రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ - బిజినేపల్లి.

మండలంలోని లింగసాయినిపల్లి లో నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచుకుల రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు లింగసాని పల్లి గ్రామంలో సందడి కవితా రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది .ఇందులో భాగంగా గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఎం వెంకటరెడ్డి మరియు మహిళా కమిటీ అధ్యక్షురాలుగా గాయత్రి బూత్ కమిటీ అధ్యక్షులుగా నరేంద్ర గౌడ్ యూత్ కమిటీ అధ్యక్షులు బంక సురేందర్ రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి మండల్ ఇన్చార్జి ఎం వెంకటస్వామి మరియు వట్టెం సర్పంచ్ అమృత రెడ్డి పాలెం రామకృష్ణ బాలరాజు లింగ సాని పల్లిఎంపిటిసి తిరుపతయ్య నరసింహారెడ్డి కారుకొండ మాజీ సర్పంచ్ బాలరాజు మండల నాయకులు పాల్గొన్నారు

వ్యవసాయ కూలీల హక్కుల పరిరక్షణకు సమగ్ర చట్టం చేయాలి

- వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు



నవతెలంగాణ - తెలకపల్లి

వ్యవసాయ కూలీల హక్కుల పరిరక్షణకు సమగ్ర చట్టం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని యోగ ధ్యాన మందిరంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ.. దేశంలో బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని తూట్లు పొడుస్తూ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ లో ఉన్నా బిల్లులు ఇవ్వకుండా కాలయాపన చేసిందన్నారు. వ్యవసాయ రంగాన్ని పటిష్ట పరిచి ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు 600 రూపాయల కూలీ చెల్లించాలని 200 రోజుల పని దినాలు కల్పించి కేరళ తరహాలో రేషన్ షాపుల ద్వారా అన్ని నిత్య అవసరాలైన సరుకులు అందించాలని కోరారు ఆన్లైన్లో హాజర్ పేరుతో ఉపాధి కూలీలను మోసం చేస్తూ కార్పొరేట్ వ్యవస్థలకు దోచిపెడుతున్న కేంద్రంలో ఉన్నా బిజెపి ప్రభుత్వం వెంటనే గద్దె దింపాలని సూచించారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మత రాజకీయాలు సృష్టిస్తూ ప్రజల్లో మూఢత్వావం లోకి నెట్టుతుందని విమర్శించారు. ఉపాధి కూలీలు వ్యవసాయ కూలీలు హక్కుల పరిరక్షణ చట్టం అమలయ్యే వరకు కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింత ఆంజనేయులు జిల్లా కార్యదర్శి పి నరసింహ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాస్ లక్ష్మణ్ ,మండల నాయకులు నందిపేట భాస్కర్ , వివిధ మండలాల నాయకులు ఉపాధి కూలీలు వెంకటయ్య, ఆశన్న ,నరసింహ, వివిధ గ్రామాల వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

'ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేలా చూడాలి'

నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూలు జిల్లా నూతన ఎస్పీ గా ఈ నెల 16న బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ గైక్వడ్ వైభవ్ రఘునాథ్, తొలిసారిగా మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం ఇరువురు అధికారులు జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై వీరిద్దరూ చర్చించారు. జిల్లాలోని నాగర్ కర్నూలు, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల్లోని 793 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు సమర్థవంతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వర్తించేలా చూడాలని నూతన ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ను కలెక్టర్ ఉదయ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... శాసనసభ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల యంత్రాంగానికి శిక్షణతోపాటు మొదటి విడత తనిఖీలు పూర్తిచేసి ఈవీఎంలను సంసిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలుచేయటంతోపాటు గతం కన్నా ఈసారి పోలింగ్ శాతం ఎక్కువ నమోదయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ.... జిల్లాలోఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ విద్వేషాలకు పాల్పడవద్దని, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. రాత్రి 10గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్‌స్పీకర్లు వినియోగించరాదని, రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100మీటర్ల పరిధిలో నిర్వహించరాదని పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాలు చేసే వారిపై ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 123, ఐపీసీ సెక్షన్ 171ప్రకారం అభ్యర్థులపై 6 సంవత్స రాలు నిషేధం ఉంటుందన్నారు. రాజకీయ పార్టీలు సమావేశాలు, ర్యాలీల నిర్వహణ కోసం సువిధ యాప్ ద్వారా ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని, 24 గంటల్లోగా దరఖాస్తులను పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తామన్నారు. ఒకేప్రాంతంలో ఒకే సమయంలో ఎక్కువమంది సమావేశాలు నిర్వ హణకు పోటీపడితే ముందు దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం కల్పిస్తామన్నారు. జిల్లాలో సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన చెక్పోస్టుల ద్వారా తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు.

జిల్లాలో ఒకటి ఇంటర్ స్టేట్ చెక్పోస్ట్ , ఐదు ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టు

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో 2023 నవంబర్ 30 వ తారికున సార్వత్రిక ఎన్నికల లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది కావున , ఎలక్షన్ కమిషన్ సూచన మేరకు నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లాలో ఒకటి ఇంటర్ స్టేట్ చెక్పోస్ట్ మరియు ఐదు ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్ట్ లను పెట్టి ఎటువంటి అక్రమ డబ్బు , బంగారం , మద్యం , గాంజ వంటివి రవాణా కాకుండా రోడ్డు మీద వచ్చే ప్రతి వెహికల్ ని 24ఐ7 చెక్ చేసి పంపించడం జరుగుతుంది, అలాగే లిక్కర్ , సార వంటి మత్తు పానీయాలని సీజ్ చేసి చేయడం జరుగుతుంది, వెహికిల్ చెకింగ్ లో పట్టుబడినటువంటి డబ్బును మరియు బంగారం కి ఎటువంటి కాగితాలు చుయించక పోతే వారి యొక్క డబ్బును ను మరియు ఇంకా ఇతర వాటిని సీజ్ చేసి క్యాష్ బ్యాక్ చేయడం జరుగుతుంది.

అలాగే 2018 ఎలక్షన్ లో నేర చరిత్ర ఉన్న వాళ్ళను మరియు ట్రబుల్ మోంగర్స్ ను రోజు కొందరిని బైండ్ ఓవర్ చేయడం జరుగుతుంది , 2023 ఎలక్షన్ సందర్భంగా రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున నిన్న ఉదయం 6 గంటల నుండి ఈరోజు ఉదయం 6 గంటల వరకు నాగర్ కర్నూల్ జిల్లా మొత్తంలో 16 క్యాష్ సీజ్ కేసులు చేసి 8,70,630/- క్యాష్ నీ సీజ్ చేయడం జరిగిందన్నారు. 12 లిక్కర్ కేసులు చేసి 95.86 లిటర్స్ మద్యంని సీజ్ చేయడం జరిగింది అందులో 66.5 లీటర్ సార , 29.30 లీటర్ల బీర్లు అమౌంట్ అందజ 38,553/- , ఒక గన్ నీ స్వాధీనం చేసుకోవడం జరిగింది , అలాగే 21 కేసులు చేసి 80 మందిని బైండ్ ఓవర్ చేయడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ బిజినేపల్లి

మండల కేంద్రానికి చెందిన కరిగళ్ళ చిన్నమ్మ.55. అనే మహిళ అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందింది మృతురాలి కుటుంబాన్ని మండల రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి మంగళవారం పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు మృతురాలికుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ఆయన వెంట మంగి కృపయ్య మంగి మురళి కావలి అంజి ఆనంద్ రెడ్డి జి శివ వట్టెం అర్జున్ సాయిబాబు రిజ్వాన్ పరశు రాములు నాగరాజు అశోక్ ప్రకాష్ రాజు ఉన్నారు.

పౌరుల చేతిలో బ్రహ్మాస్త్రం సి. విజిల్ యాప్

- ఎన్నికల అక్రమాలపై యాప్ లో ఫిర్యాదు.
- వంద నిమిషాల్లో సమస్య పరిష్కారం.



నవ తెలంగాణ- అచ్చంపేట

శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ కేంద్ర ఎన్నికల సంఘంవిడుదల చేసింది. నవంబర్ 30న ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో. ఎన్నికల సంఘం నిర్ణయించిన నిబంధనలు పై పౌరులు, సామాన్య ప్రజలు ఫిర్యాదు చేయడానికి ఎన్నికల సంఘం ప్రత్యేకంగా యాప్ ను రూపకల్పన చేసింది. రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలు అక్రమాలు మద్యం పంపిణీ డబ్బులు ఇతర ప్రలోభ కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు గుర్తించిన పౌరులు ఫోటోలు, వీడియోలు యాప్ లో అప్ లోడ్ చేయ వచ్చు. వెంటనే ఎన్నికల అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటామని తెలుపుతున్నారు. ఎన్నికల నిబంధనలు పారదర్శకంగా అమలు చేయడంలో పౌరులు భాగస్వామ్యం కావాలని సూచిస్తున్నారు. డౌన్లోడ్ చేసుకోవాలి ఇలా..ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ కలిగిన వారు ప్లేస్టోర్ కు వెళ్లి 'సి విజిల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి. మొబైల్ నెంబర్ నమోదు చేసి , ఓటిపి ద్వారా యాప్ లోకి ఎంటర్ కావలసి ఉంటుంది. ఫోటోలు వీడియోలు అప్లోడ్ చేసే సమయంలో ఫోన్లో జిపిఎస్ ఆన్ చేసి ఉండాలి. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంటాయి. అవినీతి అక్రమాలపై, నిబంధనల ఉల్లంఘన పై అప్లోడ్ చేసిన వంద నిమిషాల్లో అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారు.. ఫిర్యాదు చేయవలసిన అంశాలు. ఎన్నికల నిబంధనలు అమలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం. ఓటర్లకు ప్రలోభలకు గురి చేస్తూ డబ్బులు మద్యం, పంపిణీ చేయడం. ప్రచార సమయం గడిచినప్పటికీ స్పీకర్లు వినియోగించడం. అనుమతి లేకుండా వాహనాలు వినియోగించడం. నిషేధిత సమయంలో ప్రచారం చేయడం.

మాచర్ల మధుసూదన్‌కి ఘన సన్మానం

నవతెలంగాణ -కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం, సింగోటం గ్రామ నివాసి అయిన తెలంగాణ సామాజిక రచయితల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు మాచర్ల మధుసూదన్ గౌడ్ కి కట్ట శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కట్ట శ్రీనివాసులు అనుచరులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

వెల్దండ : వెల్దండ మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సాంబయ్య గౌడ్ ,అనిల్ కుమార్ , సీనియర్ నాయకులు తలసాని వెంకటరెడ్డి, మాజి ఎంపిటిసి లింగం, నాయకులు రమేష్ యాదవ్ , శ్రీధర్ యాదవ్ , మహేందర్ రెడ్డి , శివరాజ్ గౌడ్ తదితర వెల్దండ మండల ముఖ్య నాయకులు మంగళవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తామని వారు పేర్కొంటున్నారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే లక్కీ డిప్ స్కీం

బిజినేపల్లి : ప్రయాణికులకు శుభవార్త దసరా పండుగ సందర్భంగా తేదీ 18 10 2023 నుండి 30 -10 -2023 వరకు మధ్యలో బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లక్కీ డీప్ స్కీమును ప్రవేశపెట్టినది లక్కీ డిపులో ఎంపికైన ప్రయాణికులకు ఒక్కొక్కరికి రూపాయలు999 రూపాయల చొప్పున క్యాష్ అవార్డు ఇస్తామని డిపో మేనేజర్ నాగర్ కర్నూల్ దేవరాజు తెలిపారు. ఇందుకుగాను నాగర్ కర్నూల్ బస్టాండ్ లో మరియు బిజినపల్లి బస్టాండ్ లో పురుషులకు మరియు స్త్రీల కొరకు వేరువేరుగా రెండు లక్కీ డిప్ బాక్స్ లను ఏర్పాటు చేశామన్నారు.

రైతు సిసిఎల్ లో ఆధార్ నమోదు తప్పనిసరి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

పత్తి అమ్మే ప్రతి రైతు సిసిఎల్ లో ఆధార్ నమోదు చేసుకోవలని మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ తెలిపారు. 2023-24 వానాకాలం ఖరీఫ్ మార్కెటింగు సీజను నుండి పత్తి కొనుగోళ్ళు కేంద్రాలలో కొనుగోళ్ళు చేసే పత్తికి పారదర్శకత నిమిత్తము ఆధార్ ప్రమాణికమని రైతులు తమ ఆధార్ కార్డును సీసీఐఎల్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతు సోదరులు కనీస మద్దతు ధర రూ.7020/- లు పొందాలంటే రైతు ఖచ్చితంగా వేలిముద్ర బయోమెట్రిక్ విధానం ద్వారా ఆధార్ ప్రమాణీకరణ ఆధార్ ప్రమాణీకరణ జరిగిన రైతుకు మాత్రమే రూ.7020/- మద్దతు ధర లభిస్తుందని తెలిపారు.

నవరాత్రి ఉత్సవాలకు రూ. 2లక్షల విరాళం

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



దేవీశరన్నవ రాత్రి ఉత్సవాల నిర్వహణకు ఓ భక్తుడు రూ.2లక్షల విరాళం అందించడం జరిగిందని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు కొరివి శేఖర్ మంగళవారం అన్నారు. అచ్చంపేట పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంనకు, ఉప్పునుంతల మండలం కాంసానిపల్లి గ్రామంలో నిర్వహించే దుర్గామాత ఉత్సవాలకు ఆ గ్రామానికి చెందిన తిరుమల కన్స్ట్రక్షన్ యజమాని పోల సాయిబాబు రూ. 2లక్షల విరాళం అందజేశారని, ప్రతియేటా ఉత్సవాల నిర్వహణకు అధిక మొత్తంలో విరాలం అందజేయడం గొప్ప విషయమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయ కమిటి సభ్యులు బాలరాజు, చంద్రకుమార్, శ్రీనివాసులు. కర్ణస్వామి, నర్సింహారావు, వినోద్ పాల్గొన్నారు.

కార్గో సేవలు విస్తరించేందుకు కృషి

నవ తెలంగాణ- వెల్దండ

ఆర్ టి సి కార్గో సేవలు విస్తరించేందుకు కృషి చేస్తున్నామని ఉమ్మడి మెదక్ , మహబూబ్ నగర్ జిల్లాల ఆర్టీసీ కార్గో రీజినల్ మేనేజర్ దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం వెల్దండ ఆర్‌టిసి కార్గో సెంటర్ ను రీజినల్ మేనేజర్ దేవేందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రీజియన్ లో మరిన్ని కార్గో సర్వీస్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఏజెన్సీ నిర్వహకుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు . ఆర్‌టిసి కార్గో సేవలు ప్రజలు మరింత చేరువయ్యేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆయన వెంట కల్వకుర్తి కార్గో డీ ఎం ఈ శ్రీధర్ గౌడ్ , నిర్వహకులు శ్రీనివాస్ ఉన్నారు.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దసరా లక్కీ డీప్ స్కీం

కందనూలు : ప్రయాణికులకు దసరా పండుగ సందర్భంగా తేదీ 18.10.2023 నుండి 30.10.2023 వరకు మధ్యలో బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లక్కీ డీప్ స్కీమును ప్రవేశపెట్టినది .. ఈ లక్కీ డిపులో ఎంపికైన ప్రయాణికులకు ఒక్కొక్కరికి రూపాయలు 9,990 రూపాయల చొప్పున క్యాష్ అవార్డు ఇవ్వబడును.. నాగర్ కర్నూల్ బస్టాండ్ లో ,బిజినపల్లి బస్టాండ్ పురుషులకు మరియు స్త్రీల కొరకు వేరువేరుగా రెండు లక్కీ డిప్ బాక్స్ లను ఏర్పాటు చేయనైనది మీరు ప్రయాణం ముగిసిన తర్వాత టికెట్ వెనక భాగంలో మీ పేరు, మీ అడ్రస్ ,సెల్ నెంబర్ రాసి బస్టాండ్లలో ఉన్న లక్కీ డీప్ బాక్స్ లలో వేయగలరు... విజేతలు మీరే కావచ్చు రూపాయలు తొమ్మిది వేల తొమ్మిది వందల తొంబై తొమ్మిది రూపాయలు గెలవవచ్చు అని డిపో మేనేజర్ తెలిపారు.

గులాబీ జెండా పేదలకు అండ : ఎమ్మెల్యే



గట్టు : గులాబీ జెండా పేదలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రంలోని ఇంటింటికీ అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధి పొందే విధంగా కృషి చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. అంతకుముందు పార్టీలో చేరిన వారికీ ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల గొర్లఖాన్దొడ్డి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు నర్సింహులు , పెద్ద వీరేష్ చిన్నవిరేష్ ఉరుకుందు నల్లన్న నరసింహులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే గట్టు మండలంలోని చమనాఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు ఆంజనేయులు మిట్టమీద, కావలి హనుమంతు కురువ హనుమంతు ,కురువ నాగప్ప, హనుమంతు, నర్సింహులు, కర్రెప్ప, గడ్డం హనుమంతు, మల్లేష్ నాగ బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, సింగిల్ విండో డైరెక్టర్ సుధాకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకులు వెంకటన్న గౌడ్, నారాయణ, ఆంజనేయులుగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే తనయుడు బండ్లసాయి సాకేత్ రెడ్డి



గట్టు : బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని ఎమ్మెల్యే తనయుడు బండ్లసాయి సాకేత్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని లింగాపురం గ్రామంలో ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో భాగంగా నవరమ్మ అవ్వ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచార యాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెలంగాణ అన్నపూర్ణ పథ కం' పేరుతో.. తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం అందిం చనున్నట్లు తెలిపారు. ఆసరా పింఛన్ రూ.2016 నుంచి రూ.5016 పెంపు, అధికారంలోకి మొదటి సంవత్సరం రూ.3016 చేసి 5 సంవత్స రాల్లో రూ.5016 చేయనున్నట్లు పేర్కొన్నారు. వికలాంగుల పింఛన్ రూ.4016 నుంచి రూ.6016 పెంచనున్నట్లు తెలిపారు. రైతు బంధు పథకం ఎకరానికి రూ.10,000 నుంచి రూ.16,000 వేలకు పెంపు, మొదటి సంవత్సరం ఎకరానికి రూ.12,000 చొప్పున ఇచ్చి పెంచుతూ రూ.16,000 అందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ జే.విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ సుమతి రామాంజనేయులు, వెంకటేశ్వర్లు, సర్పంచ్ సూర్య గౌడ్, ఉప సర్పంచ్ మాధవి, గట్టు మండల సర్పంచులు, ఎంపీటీసీలు, సింగల్ విండో డైరెక్టర్లు, బీఆర్ఎస్‌సీనియర్ నాయకులు బజారి రాముడు, బల్గేరా రామకృష్ణ నాయుడు, ఇందువాసి తిమ్మప్ప, వెంకటేష్ గౌడ, మహేష్ రెడ్డి, కురువ గోవిందు, చిన్న నరసిం హులు, వడ్డే కేశన్న, హను మంతు, వడ్డే వెంకటేష్,గోవిందు,సిద్దు, ప్రాణేష్, నవీన్, మైబు, గట్టు యూత్ మండలం అధ్యక్షులు సంతోష్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆనంద్, కార్యకర్తలు, మహిళలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

ఉండవల్లి : మండలంలో అనుమతి లేకుండా బెల్ట్ షాపులపై పోలీసులు దాడులు నిర్వహించారు. మంగళవారం మండలంలోని బసాపురం గ్రామంలో శ్రీనివాసులు , మద్దిలేటి అనుమతి లేకుండా కిరణం షాప్‌లో 24 బీర్లు , ఐదు క్వార్టర్లు రూ.4590లు విలువగల మద్యాన్ని శ్రీనివాసులు వద్ద లభించినట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు. అదే గ్రామంలో మద్దిలేటి వద్ద కూడా 9 బీర్లు , ఏడు క్వార్టర్లు లభించినట్లు తెలిపారు. రూ.2550 రూపాయలు విలువగల మద్యం బాటిళ్లు లభించినట్లు తెలిపారు. ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా మద్యం అమ్మకాలు కొనసాగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో భాగంగా హెడ్ కానిస్టేబుల్ , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను బ్లాక్ మెయిల్ చేయలేదు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్

నారాయణపేటటౌన్ : అంగన్వాడీలను సతాయిస్తున్న అధికారుల గుట్టును మద్దూరు మండలం వి5 టీవీ విలేకరి వెంకటయ్య బయటపెట్టాడని, అంగన్వాడీలను బ్లాక్ మెయిల్ చేయలేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలో అంగన్వాడీలను సతాయిస్తున్న అధికారుల గుట్టు రట్టు చేశాడనే నెపంతో వి5 విలేఖరి పై సంబంధిత అధికారులు తప్పుడు నివేదికలు కలెక్టర్‌కు పంపించి టీవి5 రిపోర్టర్ అక్రిడేషన్ కార్డును రద్దు చేయించడం అన్యాయమని అన్నారు. కలెక్టర్ పునరాలోచించి అక్రిడేషన్ కార్డును పునరుద్ధరించాలని కోరారు. సమాజంలో అక్రమాలు, అవినీతిపరుల లీలలను బయట పెడుతున్న విలేకరులపై కలెక్టర్ చర్యలు తీసుకోవడం సమంజసం కాదని అన్నారు.

ఘనంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

- చంద్రఘంటాదేవి అలంకరణలో అమ్మవారు

అలంపూర్ : దసరా నవరాత్రి ఉత్సవాలను జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు జోగులాంబ దేవి చంద్రఘంటాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో నిర్వహించే కార్యక్రమాలను కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్, చైర్మన్ చిన్నకృష్ణయ్యలు పర్యవేక్షించారు. ఆలయాలకు విద్యుత్ అలంకరణలు చేయడంతో ప్రత్యేక ఆకర్షణ నెలకొంది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మహిళలు కోలాటం వేస్తూ ఆకట్టుకున్నారు.

గట్టు : మండల కేంద్రంలోని అంబా భవానీ దేవాలయంలో అంబ భవాని దేవాలయం కమిటీ అధ్వర్యంలో మంగళవారం ఘనంగా దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మూడోవ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్నదానం చేశారు.



క్రికెట్ టోర్నీ ప్రారంభం



గట్టు : దసరా పండుగను పురస్కరించుకొని మండలంలోని లింగాపూరం గ్రామంలో మంగళవారం క్రికెట్ టోర్నీని గ్రంథాలయ చైర్మన్ జంబూ రామన్ గౌడ్, ఎంపీపీ విజయకుమార్‌లు టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం అన్నారు. పండుగ సందర్భంగా మిత్రులు అందరూ ఊర్లలో ఉండి కలుసుకొని ఆటలు ఆడటం సంతోషంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాచర్ల సర్పంచ్ సిద్దు, గట్టు ఎస్ రాము, మాచర్ల వార్డ్ మెంబర్ వెంకటేష్, జయరామ్ గౌడ్, ఆనంద్ ,తిమ్మప్ప, బల్గెర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఎన్నికల నిబంధనలు అమలు చేయాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎన్నికల నిబంధనలు విధిగా అమలు చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. మంగళవారం జోగుళాంబ గద్వాల జిల్లాలోని ఐవోడీసీ కాన్ఫరెన్సు హాల్‌లో వివిధ రాజ కీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఖర్చులు, రాజకీయ సమావేశాలు, ర్యాలీల అనుమతి, నామినేసన్ తదితర విషయాలపై రాజకీయ పార్టీల నాయకులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు డోర్ టు డోర్ ప్రచారానికి, లౌడ్ స్పీకర్ల అనుమతికి, తాత్కాలిక రాజ కీయ వేదికలకు, ర్యాలీలలో ఉపయోగించే పార్టీల వాహ నాల అనుమతి కోసం ఎన్నికల నియమావళిని అనుసరించి సువిధ పోర్టల్ ఆన్ లైన్ లో తప్పనిసరిగా అనుమతి తీసుకో వాలన్నారు. ఎన్నికల్లో పోటి చేసే ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చు అభ్యర్థి నామినేషన్ వేసిన తర్వాత మొదల వుతుందని, అభ్యర్థి తన ఎన్నికల ఖర్చుల కోసం ప్రత్యేకంగా జీరో బ్యాలెన్సు బ్యాంక్ అకౌంటును ఓపేన్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థి తన ఎన్నికల ఖర్చును ఒక రిజిష్టర్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు. జిల్లా ఎన్నికల ఎలక్టోరల్ అధికారి దగ్గర ఉన్న షాడో రిజిష్టర్ తో సరిపోల్చి చూడాల్సి ఉంటుందన్నారు. ఎవరైనా ముందస్తు అనుమతి లేకుండా అభ్యర్థి తరపున ప్రచారం చేస్తే సెక్షన్ 171 హెచ్ కేసు బుక్ చేయబడుతుందని హెచ్చ రించారు. అనుమతి పొంది, నిబంధనలకు లోబడి ఉండాల్సి వస్తుందని, మద్యం, డబ్బు తదితర కార్యక లాపా లకు పాల్పడితే ఆ అభ్యర్థి డిస్‌క్వాలిఫై అవడమే కాకుండా మళ్లీ ఎన్నికల్లో నిలబడేందుకు అర్హత కోల్పోతాడని పేర్కొన్నారు.

సువిధ పోర్టల్ ..

రాజకీయ పార్టీల సభలు, సమావేశాలు, అభ్యర్థులకు సులువుగా నామినేషన్ పత్రాల సమర్పణకు ప్రత్యేక ఎన్నికల సంఘం సువిధా అనే ప్రత్యేక పోర్టల్ తీసుకొచ్చిందని పేర్కొన్నారు. దరఖాస్తు చేశాక సంబంధింత ఎన్నికల అధికారి అనుమతి లభించాక అందులోనే అన్ని అనుమతులు లభిస్తాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తెలిపారు. సువిధ పోర్టల్ పై జిల్లా అదనపు కలెక్టర్



రాజకీయ పార్టీల ప్రతినిధులకు డెమో ద్వారా వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఒన్ స్టాప్ సొల్యూషన్ గా సువిధా పోర్టల్ ఉంటుందన్నారు. ప్రతి ఆన్‌లైన్ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి 48 గంటల్లో అనుమతి జారీ చేస్తారని తెలిపారు. నామినేషన్ రోజు మూడు వాహనాలు, 5 మంది అనుచరులకు మాత్రమే అనుమతి ఉందన్నారు. ఎన్నికలకు సంబంధించి ఎవరైనా సువిధా పోర్టల్లోనే రెండ్రోజుల ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు చీర్ల శ్రీనివాసరావు, అపూర్వ చౌహాన్, ఆర్ డి ఓ చంద్ర కళ , సి సెక్షన్ సుపరింతెన్డేంట్ నరేష్ ఎన్నికల అధికారులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి : కలెక్టర్





నారాయణపేట టౌన్ : సాధారణ ఎన్నికల దృష్ట్యా అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలనే కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి మండలంలోని జలాల్‌పూర్ చెక్ పోస్ట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 24/7 నిఘా ఉంచలని అన్నారు. ఎంట్రీ రిజిస్టర్‌లో ప్రతి ఒక్కటీ నమోదు చేయాలని చెక్ పోస్ట్ సిబ్బందిని ఆదేశించారు. సాధారణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం తదితర విలువైన వస్తువుల అక్రమ రవాణాకు కళ్లెం వేసేందుకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుంచి వచ్చే వాహనాలతో పాటు బస్సులను కూడా తనిఖీ చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా తనిఖీ బృందాలను ఏర్పాటు చేయనైనదని, అంతరాష్ట్ర అంతర్ జిల్లాలో తనిఖీలు చేపట్టాలన్నారు, బోర్డర్ చెక్పోస్టుల దగ్గర సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు. షిఫ్టింగ్ సిబ్బంది వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో ఏడు చెక్పోస్టులను అంతర్ జిల్లా సరిహద్దుల్లో రెండు చెక్ పోస్టను ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీ సమయంలో పట్టుబడిన డబ్బులు గ్రీవెన్స్ కమిటీ ముందుంచి సరైన ఆధారాలు చూపిన వారికి డబ్బులు తిరిగి ఇవ్వాలని, ఆధారాలు చూపని ఎడల సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగిం చాలన్నారు. జిల్లాలో మారుమూల గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇతర రాష్టం నుంచి వచ్చే వాహనాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి వచ్చే వాహనాలను తనిఖీలు చేయాలన్నారు. అనంతరం జిల్లా కేంద్రం సమీపంలోని శ్రీ దత్త బీఈడీ కళాశాలలో ఎన్నికల సమయంలో ఈవీఎం పంపిణీ , కౌంటింగ్‌కు ఏర్పాటు చేసిన కళాశాలను పరిశీలించి బారికేడ్లను, పోలీస్ భద్రత ఏర్పాటు చేయాలని రాజకీయ ప్రతినిధులు, అధికారులకు ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి ప్రత్యేక బరికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు.మరమ్మతులు ఉంటే త్వరగా పూర్తి చేయాలన్నారు. అదనపు కలెక్టర్ మయంక్ మిత్తల్, అశోక్ కుమార్, డీఎస్పీ సత్యనారాయణ, తహసీల్దార్, ఏఓ, నరసింగా రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలి..

ఊట్కూర్ : నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్‌లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష పోలింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎస్పీ యోగేష్ గౌతమ్, అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్‌తో కలిసి మండలంలోని పలు పోలింగ్ స్టేషనులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సమస్యాత్మక గ్రామాలైన పెద్దపోర్ల, చిన్న పోర్ల లోని జెడ్పీహెచ్ఎస్‌లోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించి విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. అలాగే కొత్తపల్లి గ్రామంలోని మండల పరిషత్ హైస్కూల్ లోని పోలింగ్ స్టేషన్‌ను తనిఖీ చేసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పులిమామిడిలోని పోలింగ్ స్టేషన్ తనిఖీ చేసి విద్యుత్, ఫ్యాన్లు ,మరుగుదొడ్లు, ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సహాయ ఎన్నికల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు

- ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి

కోస్గి : కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయమాటలు నమ్మొద్దని, ఎన్నికలప్పుడు నాయకులు వస్తుంటారు... పోతుంటారు.. 6 గ్యారంటీలని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ముందు పక్క రాష్ట్రం కర్ణాటకలో అమలు చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి మున్సిపల్ పరిధిలోని తిమ్మాయిపల్లిలో మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం చేపట్టారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పేద బడుగు, బలహీన వర్గాలకు మేలు చేసే విధంగా ఉన్నదని, ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాయ మాటలకు మోస పోవద్దన్నారు. దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు మన తెలంగాణ రాష్ట్రం లోనే అమల వుతున్నాయని అన్నారు. ప్రజలంతా మూకుమ్మడిగా కారు గుర్తుకు ఓటు వేసి బారి మెజారిటీతో తనను అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, జెడ్పీటీసీ ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ భీమిరెడ్డి, వైస్ ఎంపీపీ సాయిలు, మున్సిపల్ చైర్మన్ మేకల శిరీష రాజేష్, మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల రాజేష్, కౌన్సిలర్లు బాలేష్, మాస్టర్ శ్రీనివాస్, బందప్ప, జనార్దన్, బాలరాజ్, వెంకట్ నర్సింలు, బిచ్చప్ప, వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..



అలంపూర్ : అలంపూర్ మండలంలోని సింగవరం 1 గ్రామానికి చెందిన సర్పంచ్ కే.రాంప్రసాద్ మంగళవారం ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సర్పంచ్ కు సంపత్ కుమార్ కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మండల అధ్యక్షుడు అడ్డాకుల రాము, ఉండవెల్లి మండల అధ్యక్షుడు గోపాల్, అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, మనపాడు మండల అధ్యక్షుడు జగన్మోహన్ నాయుడు, ఇటిక్యాల మండల అధ్యక్షుడు రుక్మానందరెడ్డి, క్యాతూర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండలంలోని బల్గేర గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు దాదాపు 50 మంది మంది కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తిరుపతయ్య సమక్షంలో గద్వాల పట్టణంలోని జెడ్పీ చైర్‌పర్సన్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో తాటికుంట సర్పంచ్ ఆంజనేయులు,అనంతపురంరాము, సురేష్, బల్గేర బజారన్న తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : మండలంలోని రేవులపల్లి డ్యాం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డ్ మెంబర్ ఈశ్వర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

జీవో 69 అమలు చేసి..
నీరందిస్తామన్న పార్టీలకు ఓటు వేయండి

- జలసాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్ నరసింహ

ఊట్కూర్ : జీవో నెంబర్ 69ను అమలు చేసి నీరందిస్తామన్న పార్టీలకు ఓటు వేయండని జిల్లా సాధన సమితి కో కన్వీనర్ హెచ్ నరసింహ సూచించారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు అందించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గవర్నర్ జారీ చేసిన జీవో 69 అమలు చేసి నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపడతాం అన్న పార్టీలకు అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు వేయాలని జిల్లా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జిల్లా సస్యశ్యామలం కావాలంటే ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు . మనలో చైతన్యం లేకపోవడంతోనే కూత వేటు దూరంలో కృష్ణమ్మ ప్రవహిస్తున్నప్పటికీ సాగునీరు రాక వర్షం పై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యావంతులు, మేధావులు కలిసికట్టుగా ఓటర్లను చైతన్యం చేసి జీవో 69 అమలు చేస్తామన్న పార్టీలకు మాత్రమే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోరారు. అధికార పార్టీ నేతలు సీఎం కేసీఆర్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి జిల్లా రైతులకు సాగునీరందే విధంగా కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో రైతులు దొరల్ల కృష్ణయ్య,సప్పటి చిన్ననర్సింహ,జి.లక్ష్మణ్ పాల్గొన్నారు.



తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే సతీమణి బండ జ్యోతి

ధరూర్ : తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి రెడ్డి అన్నారు. మంగళవారం గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని ఉప్పేర్ , జీరి బండ గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ బలపరిచిన, గద్వాల అభ్యర్థి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి బండ జ్యోతి కోరారు. 9 ఏళ్లలో తెలంగాణ ఉద్యమ నాయకుడు, పేదల కష్ట సుఖాలను తెలిసిన సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరుగు తందన్నారు. ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు తిరిగి చూసే విధంగా సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కల్పిస్తూ ఆదుకుంటున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ఎమ్మెల్యే కేసీఆర్ సహకారంతో ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రత్యేక నిధులతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే విధంగా గ్రామంలో మౌలిక సదుపాయాలను కల్పి ంచి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరికి భాగస్వాములు చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, తెల్ల రేషన్ కార్డు కల్గిన 93 లక్షల కుటుం బాలకు రైతు బీమా తరహాలో కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. నవంబర్ 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ అని, గద్వాల ఎమ్మెల్యేని మరొక్కసారి ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. ముందుగా ఎమ్మెల్యే సతీమణి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డీ.ఆర్ విజయ్, రైతు బంధు సమితి మం డల అధ్యక్షులు ఈశ్వరయ్య, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు రఘువరన్ రెడ్డి, ఎంపీటీసీ రేణుక, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్‌రాములు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సర్వారెడ్డి, భీమ్ రెడ్డి, డీ.ఆర్ శ్రీధర్, విజయ రెడ్డి, హనుమంతు రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రంగస్వామి, రాఘవేందర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, రఘు రెడ్డి, ఈశ్వర్, మహిళా నాయకురాలు రాధా, రాధమ్మ, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు



సంగీత, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు చిట్టెం పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవ్, ఉపాధ్యక్షులు జాంపల్లి భరత సింహారెడ్డి, నరేష్ గౌడ్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారంటీల పైనే మొదటి సంతకం

- టీపీసీసీ సభ్యులు వార్ల విజయ్ కుమార్

కోస్గి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలపైనే మొదటి సంతకం చేసి అమలు చేస్తామని టీపీసీసీ సభ్యులు వార్ల విజయ్ కుమార్, మున్సిపాలిటీ అధ్యక్షులు బెజ్జు రాములు అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 16 వార్డులలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ప్రతి నెల రూ. 2500 సహకారం, రూ.500 లకె గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, గృహ జ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా పథకం కింద ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ. 15000, వ్యవసాయ రైతులకు ఎకరానికి రూ. 12000, ఇంది రమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ.5 లక్షలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం, యువ వికాసం పథకం కింద విదార్థులకు రూ.5 లక్షల



విద్య భరోసా కార్డ్ ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్ నేషనల్ స్కూల్, చేయూత పథకం కింద రూ.4000 నెలవారీ పింఛన్ , రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తుడుం శ్రీనివాస్, కౌన్సిలర్ ఇద్రిస్, నాగులపల్లి నరేందర్, టెంటు నరసింహ, దోమ రాజేశ్వర్, నాగులపల్లి శ్రీనివాస్ ,సురేష్, సలీం,ఫెరోజ్, కోటగడ్డ వెంకటయ్య, తుప్పుడు రాఘవేందర్, మడుగు వెంకట్, కొత్త శ్రీకాంత్, శంకర్ లింగం , వినోద్ తదితరులు పాల్గొన్నారు.